TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 49 సోమవారం, మార్చి 16, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# మోగిన ఎన్నికల నగారా

## నాలుగు రాష్ట్రాల్లో పోలింగ్

**న్యూ ఢిల్లీ :** దేశంలో మళ్లీ ఎన్నికల హడావుడి మొదలుకానుంది. బంగాల్, కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల తేదీ లను భారత ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు ఆదివారం సాయంత్రం మీడియా సమావేశం ఏర్పాటు చేసి షెడ్యూల్ అనౌన్స్ చేశారు.

1. అసోం పోలింగ్ తేదీ: ఏప్రిల్ 9; ఓట్ల లెక్కింపు తేదీ: మే 4
2. తమిళనాడుపోలింగ్ ఏప్రిల్ 23; ఓట్ల లెక్కింపు తేదీ: మే 4
3. బంగాల్ పోలింగ్ తేదీ: ఏప్రిల్ 23 (1వ దశ), ఏప్రిల్ 29 (2వ దశ) (3వ దశ) ఓట్ల లెక్కింపు తేదీ మే 4
4. కేరళ – పోలింగ్ తేదీ: ఏప్రిల్ 9; ఓట్ల లెక్కింపు తేదీ: మే 4
5. పుదుచ్చేరి పోలింగ్ : ఏప్రిల్ 9; ఓట్ల లెక్కింపు తేదీ: మే 4

దేశంలోని నాలుగు రాష్ట్రాలతో పాటు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం తాజాగా ప్రకటించింది . అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ రాష్ట్రాలలో మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల ప్రక్రియను ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎన్నికల ప్రకటనతో పాటు వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి పుదుచ్చేరితోపాటు నాలుగు రాష్ట్రాల శాసనసభల పదవీకాలం మే, జూన్‌లలో వేర్వేరు తేదీల్లో ముగియనుంది. ఈ రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) ప్రక్రియను పూర్తి చేసిన ఎన్నికల సంఘం. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లోనూ ఇటీవల పర్యటించింది. "ఎన్నికలు జరిగే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో పర్యటించాం. ఎన్నికల షెడ్యూల్‌కు ముందు పార్టీల నేతల సలహాలు స్వీకరించాం. జిల్లా ఎలక్టోరల్ అధికారులు, ఎస్పీలు, ఐజీలు, డీఐజీలతోనూ భేటీ జరిగింది. చీఫ్ ఎలక్టోరల్ అధికారులు, సీఎస్‌లు, డీజీపీలు, నోడల్ అధికారులతోనూ భేటీ జరిగింది. ఎస్ఐఆర్‌కు సంబంధించి బీఎల్‌వోలకు మౌలిక సదుపాయాలు కల్పించాం. పారదర్శక, నిష్పాక్షికంగా ఎన్నికల కోసమే ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నాం. ఓటరు అవగాహన కార్యక్రమాల అధికారులు, యువ ఓటర్లతో మాట్లాడాం" అని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు.



## కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి

### ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ లేఖ



**న్యూ ఢిల్లీ :** బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ కు మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయన సేవలను స్మరించుకుంటూ ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. భారత రాజకీయాల స్వరూపాన్నే కాన్షీరామ్ మార్చారని రాహుల్‌గాంధీ తన లేఖలో కొనియాడారు. ఉద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు. బహుజనుల ఓటు, గళం, ప్రాతినిధ్యం ఎంతో ముఖ్యమని గుర్తుచేశారని, ఈ దేశం అందరిదీ అని చాటిచెప్పారని వివరించారు. ఆయన కృషివల్లే ఎందరో అణగారిన వర్గాల ప్రజలు రాజకీయాలను న్యాయం, సమానత్వం సాధించే మార్గంగా చూడటం ప్రారంభించారని లేఖలో రాశారు. ప్రతి భారతీయుడికి రాజ్యాంగం సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించిందని, ఆ హామీలను సమాజంలో అట్టడుగున ఉన్నవారికి అందించేందుకు కాన్షీరామ్ తన జీవితాన్ని అంకితం చేశారని రాహుల్ కీర్తించారు. ఇటీవల లక్నోలో జరిగిన 'సామాజిక్ పరివర్తన్ దివస్' కార్యక్రమంలోనూ ఈ డిమాండ్‌కు బలమైన మద్దతు లభించిందని ప్రధానికి రాసిన లేఖలో ప్రస్తావించారు. 2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. రాహుల్ ఈ అంశాన్ని లేవనెత్తడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.


# ఈరోజు నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

## - ఈ నెలాఖరు వరకు అసెంబ్లీ



**హైదరాబాద్ :** ఈ రోజు నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 11:45 గంటలకు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ప్రసంగిస్తారు. అనంతరం బీఏసీ సమావేశం నిర్వహిస్తారు. సభ ఎన్ని రోజులు నిర్వహించాలనే అంశంపై బీఏసీలో నిర్ణయం తీసుకుంటారు. ఈ నెల 20వ తేదీన శాసన సభలో, మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరు వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. బడ్జెట్ సమావేశాలు అత్యంత ముఖ్యమైనవని, ఎక్కువ రోజులు జరగడంతో పాటు ఎక్కువ సమయం పాటు జరుగుతాయని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్?లు పేర్కొన్నారు. సభ లోపల, బయట కూడా ప్రశాంత వాతావరణం ఉంటేనే సమావేశాలు సాఫీగా జరుగుతాయని వారు స్పష్టం చేశారు. అనుకోని సంఘటనలు, అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వానికి, శాసనసభకు మంచి పేరు తీసుకువచ్చేలా పని చేయాలని అధికారులకు, శాసనసభ, మండలి కార్యదర్శులకు సూచించారు. సమావేశాలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర మూడో శాసనసభ ఎనిమిదో సమావేశాలు, తెలంగాణ శాసన మండలి 26వ సమావేశాల నేపథ్యంలో నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఈరోజు శాసనసభ భవనంలోని కమిటీ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ధర్నాలు, ఆందోళనలు జరగకుండా : సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని శాసనసభ, మండలి కార్యదర్శులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ సూచించారు. ఆయా శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలని స్పష్టం చేశారు. శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరఫున చర్యలు తీసుకోవాలని సూచించారు. సభ జరుగుతున్న సమయంలో ధర్నాలు, ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని, సమావేశాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## పశ్చిమాసియాలో భీకర యుద్ధం- తక్షణమే ఆపండి



**అమెరికా-ఇజ్రాయెల్, :** ఇరాన్ మధ్య యుద్ధం మొదలై 16వ రోజుకు చేరుకుంది. పశ్చిమాసియాలో పరస్పర దాడులతో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు సైనిక కేంద్రాలే లక్ష్యంగా సాగిన దాడులు, ఇప్పుడు చమురు క్షేత్రాలపై గురి పెడుతున్నాయి. ఇరాన్ మిలిటరీ సదుపాయాలు, చమురు క్షేత్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్, అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. ఇరాన్ కూడా ఏమాత్రం తగ్గకుండా ప్రతీకారదాడులు కొనసాగించింది. అమెరికా, ఇజ్రాయెల్ సైనిక సదుపాయాలే లక్ష్యంగా క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది.

## రాహుల్ గాంధీ భారత్‌ను, ప్రజాస్వామ్యాన్ని

# కించపరుస్తున్నారు




**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారతదేశాన్ని, దాని ప్రజాస్వామ్యాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరోపించారు. ఇటీవలె ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సు వద్ద కాంగ్రెస్ యువజన విభాగం నేతలు చొక్కాలు లేకుండా నిరసనకు దిగిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అది వ్యక్తిగత రాజకీయాలు చేసుకునే ప్రదేశం కాదని హితవు పలికారు. విపక్షాలకు నిరసన తెలిపే హక్కు తప్పకుండా ఉంటుందని, కానీ ఏఐ సదస్సులాంటి చోట నిరసన తెలపడం సరికాదన్నారు. బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్రమోదీలను వ్యతిరేకించే క్రమంలో, చివరకు భారతదేశాన్ని కూడా వ్యతిరేకించడాన్ని రాహుల్ గాంధీ మొదలుపెట్టారని అమిత్‌షా విమర్శించారు. ఆదివారం అసోంలోని గువహటిలో జరిగిన బహిరంగ సభ వేదికగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్ క్షమాపణ చెప్పకపోగా, నిరసనకారులను పొగిడారు"భారతదేశాన్ని ఏఐ విభాగంలో బలోపేతం చేసే లక్ష్యంతో ఏఐ ఇంపాక్ట్ సదస్సును ఢిల్లీలో నిర్వహించాం. కానీ కాంగ్రెస్ నేతలు అక్కడికి వెళ్లిపోయి, అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. వాళ్లలాగే మేం కూడా రాజకీయాల్లో ఉన్నాం. గతంలో ప్రతిపక్షంగా పనిచేసిన అనుభవం సైతం మాకుంది. కానీ ఇలాంటి నిరసన కార్యక్రమాలను మేం నిర్వహించలేదు. ఏఐ సదస్సు అనేది వ్యక్తిగత రాజకీయాలు చేసుకునే ప్రదేశం కాదు. యావత్ ప్రపంచం భారతదేశ ఏఐ టెక్నాలజీని, ఆవిష్కరణలను చూడటానికి, పెట్టుబడులు పెట్టడానికి ఆ సదస్సుకు వచ్చింది.

## బీసీలకు రేవంత్ ప్రభుత్వం

# ద్రోహం చేసింది



**హైదరాబాద్, మార్చి 15:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వర్గాలను నిలువునా మోసం చేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. ముఖ్యంగా 'బీసీ డిక్లరేషన్' పేరుతో వెనుకబడిన తరగతులకు ఆశలు చూపి, అధికారంలోకి వచ్చాక వారిని విస్మరించారని ఆరోపించారు. రేపటి (సోమవారం) నుండి ప్రారంభం కానున్న తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో హరీశ్ రావు చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. లక్ష కోట్ల హామీ ఏమైంది? ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను హరీశ్ రావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. నిధుల కేటాయింపు: ఏడాదికి రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు బీసీల సంక్షేమం కోసం ఖర్చు చేస్తామని చెప్పి, ఇప్పుడు బడ్జెట్‌లో కనీస నిధులు కూడా కేటాయించలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి ప్రశ్నార్థకం: నిధుల కొరత వల్ల బీసీ కార్పొరేషన్లు, కులవృత్తుల అభివృద్ధి పథకాలు పూర్తిగా నిలిచిపోయాయని, దీనివల్ల లక్షలాది మంది జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల గందరగోళం: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇస్తామన్న రిజర్వేషన్లపై ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత ఇవ్వడం లేదని, ఇది వారిని ఓటు బ్యాంకుగా వాడుకోవడమేనని దుయ్యబట్టారు.

# మొయినాబాద్ డ్రగ్స్ కేస్

## కీలక విషయాలు వెల్లడించిన ఈగల్ టీమ్



**హైదరాబాద్, మార్చి 15:** మొయినాబాద్‌లోని ఓ ఫామ్ హౌస్‌లో డ్రగ్ పార్టీపై ఈగల్ టీమ్ స్పందించింది. పలు కీలక విషయాలను మీడియాకు వెల్లడించింది. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీ జరుగుతోందని సమాచారం రావడంతో సోదాలు చేశామని తెలిపింది. మొత్తం 11 మందిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు వెల్లడించింది. ఫామ్ హౌస్‌లో కొకైన్, రివాల్వర్, కార్ట్రిడ్జ్‌లు స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. ఫామ్ హౌస్ లోపలినుంచి తుపాకి పేలిన శబ్ధం వచ్చిందని, ఆ వెంటనే ఫామ్ హౌస్‌ను చుట్టుముట్టిన ఈగల్ ఫోర్స్ సోదాలు చేసిందని చెప్పుకొచ్చింది. పట్టుబడ్డ ఓ వ్యక్తి దగ్గరినుంచి జర్మనీ తయారీ .32 రివాల్వర్.. మరో వ్యక్తి వద్దనుంచి ఖాళీ కార్ట్రిడ్జ్ కేసులు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించింది. ఫామ్ హౌస్‌లో 0.26 గ్రాముల కొకైన్.. భారీగా బీర్, విస్కీ, వోడ్కా, ప్రీమియం లిక్కర్ బాటిల్స్ సీజ్ చేశామని తెలిపింది. 11 మందిలో 5 మందికి డ్రగ్స్ టెస్ట్‌లో పాజిటివ్ వచ్చిందని వెల్లడించింది. తదుపరి విచారణ కోసం నిందితులను మొయినాబాద్ పోలీసులకు అప్పగించామని తెలిపింది. ఈగల్ ఎస్పీ హెచ్చరిక..డ్రగ్స్ వాడకంపై కఠిన చర్యలు ఉంటాయని ఈగల్ ఎస్పీ గిరిధర్ హెచ్చరించారు. 14వ తేదీ సాయంత్రం నిషేధిత మత్తు పదార్థాలు తీసుకుంటున్నట్లు తమకు సమాచారం రావడంతో మొయినాబాద్ ఫామ్‌హౌస్‌పై రైడ్స్ చేశామని తెలిపారు. డ్రగ్స్ ఎక్కడ నుంచి తీసుకువచ్చారనే పూర్తి వివరాలు సేకరిస్తున్నామని అన్నారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీగా చేయాలన్నదే ఈగల్ టీమ్ లక్ష్యమని.. ఆ విధంగా పనిచేస్తున్నామని చెప్పుకొచ్చారు.

## ఆధారాలు బయటపెడితే నన్ను

# బదనాం చేస్తారా

**హైదరాబాద్, మార్చి15 :** సీఎం రేవంత్‌రెడ్డి , హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంక్‌కు మూసీ పరివాహక ప్రాంత భూములను కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం) హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు మూసీపై కాంగ్రెస్ ప్రభుత్వం డీపీఆర్‌ను ఎందుకు విడుదల చేయట్లేదని ప్రశ్నించారు. ఫేజ్- వన్‌కి సంబంధించిన డీపీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం




చూపెట్టిందని ప్రస్తావించారు. పూర్తి డీపీఆర్ ఇవ్వకపోవడం వెనుక మోసం ఉందని ఆరోపించారు. ప్రీ ఫీజబులిటీ రిపోర్టులో రూ.5,641 కోట్లు ఖర్చు అవుతుందని ఈ ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. మూసీపై ప్రజెంటేషన్‌కు ఎందుకు పిలవలేదు..ఆరు నెలల తర్వాత దాదాపు రూ.1400 కోట్ల అంచనా ఎందుకు పెరిగిందని కవిత నిలదీశారు. జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి ఎంత ఖర్చు అవుతుందో.. ఆ ఖర్చు మొత్తం సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి నుంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టు ప్రజెంటేషన్‌కు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, మంత్రులను పిలిచారని అన్నారు. కానీ మూసీలో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులను ప్రజెంటేషన్‌కు ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణలో చిన్న మోదీలా.. రేవంత్‌రెడ్డి వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు.

# మాన్యశ్రీ కాన్షీరామ్ 92వ జయంతి ఉత్సవాలు



**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.రాజ్యాధికారమే మాస్టర్ కీ అట్టడుగు వర్గాల అన్ని సమస్యలకు "రాజ్యాధికారమే మాస్టర్ కీ" అని నిరూపించిన మహనీయుడు కాన్షీరామ్ కేవలం హక్కుల కోసం అడగడం కాదు, హక్కులు ఇచ్చే స్థానానికి ఎదగాలని ఆయన ప్రబోధించారు.జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజకీయ యవనికపై మాన్యశ్రీ కాన్షీరామ్ ఒక నిశబ్ద విప్లవాన్ని సృష్టించారు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని ప్రసాదించడమే కాకుండా, వారిని పాలకులుగా మార్చిన ఘనత ఆయనది. ఆయన చూపిన రాజకీయ మార్గం నేటికీ దేశవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తిదాయకం.రాజ్యాంగం కల్పించిన హక్కులను సంపూర్ణంగా వినియోగించుకోవడమే ఆయనకు మనం ఇచ్చే అసలైన నివాళి. రాబోయే కాలంలో ఆయన ఆశయాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్లి, సామాజిక మార్పు కోసం నిరంతరం కృషి చేస్తాం. మనం ఓటర్లమే కాదు.. పాలకులం కావాలి!"చంచా యుగం అంతం కావాలి - బహుజన యుగం మొదలవ్వాలి. అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంతలి ఆంజనేయులు, నజీర్, మాస్టర్, కావలి వెంకటేష్, వాకిటి నాని రాకేష్, మంగలి రవికుమార్, బాలరాజ్, టింగిలి నరేష్ బీసీ నాయకులు పాల్గొన్నారు.

# పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు



**వరంగల్ జిల్లా మార్చ్ 15 న్యూస్** నూతన వధువరులను ఆశీర్వదించిన డీసీసీఎస్టీసెల్ చైర్మన్ సర్పంచ్ ఉఉపసర్పంచ్ గుగులోత్ వినోదరవీందర్ నాయక్ పెద్ద తండ ఊ మండలం సంగెం జిల్లా. గ్రామం లిపెద్ద తండ లో.6వ వార్డ్ నెంబర్ గుగులోత్ ప్రతాప్ నాయక్ యకమ్మ దంపతుల అనిల్ -ఆరాధ్య వివాహ



వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు..అదేవిదంగా గుగులోత్ అనిత -కిషన్ దంపతులకు రాజేశ్వరి -వంశీ విహాహ వేడుకలో నూతన వధూవరులను ఆశీరహ్వాదించారు..అలాగే బానోతు కిషన్ -మంగమ్మ దంపతులకు ఐశ్వర్య -అనిల్ నాయక్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.అదేవిదంగా వరంగల్ జిల్లా వర్దనపేట మం, డి. సి తండ లో భూక్యా జ్యోతి -దశరథం ధంపతుల శ్రావణి -రాజకుమార్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించరు.

## రంజాన్ ఉపవాస కాలం సందర్భంగా ఐడియాస్ సేవా సంస్థలో చిన్నారులకు అన్నదానం చేసిన - వీఆర్వో నాగుల్ మీరావలి

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.16** రంజాన్ ఉపవాస కాలం సందర్భంగా తిరువూరు నివాసి అయిన షేక్.నాగుల్ మీరావలి వీఆర్వో,తిరువూరు బస్టాండ్ దగ్గర గల ఐడియా సేవా సంస్థలో గల 30,మంది చిన్నారులకు అన్నదానం చేసినారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ అవ్వారి శౌరి మాట్లాడుతూ గొప్ప దేవుడు దయగల అల్లా దేవుడు యొక్క ఆశీస్సులు ఆయన కుటుంబం పై ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కేసరి రాజేశ్వరి,బొగ్గుల కోటేశ్వర్ రెడ్డి,నాగుల మీరావలి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.




## బోట్ల కుమారి మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి - ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామ ప్రజల

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ చాట్రాయి న్యూస్,మార్చి. 16**

ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం

చిన్నంపేట గ్రామంలో విషాదంచాట్రాయి మండలం చిన్నంపేట గ్రామానికి చెందిన బోట్ల కృష్ణకుమారి ఈరోజు ఉదయం సుమారు 11.గంటల ప్రాంతంలో గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు.ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు,బంధువులు మరియు గ్రామస్తులు ఆమె మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామ ప్రజలు ప్రార్థిస్తున్నారు.




# రాంపల్లిలో ప్రీస్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా





**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం మార్చ్ 15:**రాంపల్లి గ్రామంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ ఆదివారం చిన్నారుల కిలకిలరావాలతో, సందడితో కళకళలాడింది. అల్ఫాబెట్జ్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ (రాంపల్లి) 2వ వార్షికోత్సవం, కిడ్స్‌బీ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ (నాగారం) 1వ వార్షికోత్సవం మరియు 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామారం మహేందర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే రాంపల్లి మాజీ సర్పంచ్ మునిగంటి సురేష్, నాగారం బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్, ఎంఆర్పీఎస్ రాంపల్లి అధ్యక్షులు పరమేష్, సాయి ధరణి కాలనీ అధ్యక్షులు ఎం.డి. అక్బర్, జనరల్ సెక్రటరీ మొలుగూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొని చిన్నారులను అభినందించారు.చిన్నారులు ప్రదర్శించిన వెల్కమ్ డ్యాన్స్‌తో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం వారు ప్రదర్శించిన వివిధ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు దూపటి సురేష్, రాపాక విజయ్ మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు సంస్కృతి, విలువల బోధన కూడా అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయడమే తమ పాఠశాలల ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉగాది, శ్రీరామనవమి మరియు హనుమాన్ శోభాయాత్ర గ్రామోత్సవాలు విజయవంతం చేయండి

**విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మక్తల్ అఖండ.**

**మన మహతి న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా**

మక్తల్ నియోజకవర్గం. ఏప్రిల్ 02 -04-2026 గురువారం సాయంత్రం 05:00 జరగబోయే వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర గోడ పత్రికలు విడుదలమార్చి 19 గురువారం న శ్రీ పరా భవ నామ సంవత్సరం ఉగాదిమార్చి 26 గురువారం శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారుస్థానిక మక్తల్ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ రామ గ్రామోత్సవాలు నిర్వహిద్దాం



శ్రీరామ గ్రామోత్సవ గోడపత్రిక విడుదలసమస్త హిందూ బంధువులకు విశ్వ వసు ఉగాది నామ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉగాది రోజున ప్రతి ఒక్క హిందువుల ఆలయాల పైన గ్రామ దేవత మందిరాల పైన ప్రతి ఒక్కరి ఇంటి పైన వాణిజ్య సముదాయాల పైన మన వాహనాల పైన కాషాయ ధ్వజం ఎగిరేద్దాంశ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉగాది అంటే కొత్తదనానికి నాంది ప్రకృతిలో సంభవించే మార్పులు కనుగుణంగా మన పండుగలు నిర్వహించుకుంటాం అదేవిధంగా ఉగాదిని పురస్కరించుకొని శ్రీరామనవమి హనుమాన్ జయంతి వరకు మన గ్రామాల్లో గ్రామోత్సవం నిర్వహిద్దాం. శ్రీరామనవమి సందర్భంగా గ్రామ గ్రామాన శ్రీ రామ కళ్యాణం యువకులు కోలాటం భజన సంకీర్తన బైక్ర్యాలీలు చేసుకుంటూ కళ్యాణం సమయానికి అక్కడికి చేరుకోవాలి హనుమాన్ విజయోత్సవ సందర్భంగా వీర హనుమాన్ విజయోత్సవ శోభ యాత్ర శోభాయాత్రలు నిర్వహిద్దాంశ్రీరామ గ్రామోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క హిందువు రాజకీయ క్షేత్రాలకతీతంగా శ్రీరామ నవమి కళ్యాణం వీర హనుమాన్ విజయాతులలో భాగంగా తమ తమ స్థాయిని బట్టి తోచిన సాయం చేయగలరని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కోరడమైనది కృష్ణ మండలం సమన్వయకర్తలు పి. భీమేష్ 9182689206 కే సత్యనారాయణ గౌడ్ 8019249123 మనివర్ధన్ రెడ్డి 9912785097 చక్రి 9989014602


మక్తల్ మండలం సమన్వయకర్తలు

భీమ్ రెడ్డి 9966703040 రాహుల్ 8520026647 మాగనూరు మండలం సమన్వయకర్తలు భాస్కర్ రెడ్డి 9705745326 వంశీ 8374282808

ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు భీమ్ రెడ్డి . ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్. బజరంగ్ దళ్ నారాయణపేట జిల్లా సహా సంయోజక్ భీమేష్. ప్రఖండ సంయోజక్ రాహుల్. సహా సంయోజక్ మూర్తి. ప్రఖండ సప్తాయిక్ మిలన్ సంయోజక్ నాగరాజ్. సురక్ష ప్రముక్ అక్షయ్. మండల సురక్ష ప్రముఖ నాగరాజ్. మండల బలో పాసన సంయోజక్ కర్నే లింగప్ప.మండల గోరక్ష ప్రముక్ శ్రీను.నగర సాహ సంయోజక్ అంజి. క్రిస్టల్ ఫ్యామిలీ రెస్టారెంట్ యజమాని శ్రీకాంత్ గౌడ్ బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మక్తల్ మున్సిపాలిటీలో చీకట్లో హైవేపై.అవస్థలు

**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా** మక్తల్ టౌన్‌లోని ఎన్ హెచ్.167 నేషనల్ హైవేపై స్వామి వివేకానంద చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు స్ట్రీట్ లైట్లు లేక రాత్రి సమయంలో పూర్తిగా చీకటి రాజ్యమేలుతోంది. నైట్ సమయంలో బస్సు దిగి ఇంటికి వెళ్లే ప్రజలు, అలాగే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సాధారణ ంగా స్ట్రీట్ లైట్లు ఉన్నప్పటికీ రాత్రి సమయంలో బస్సు దిగి ఇంటికి వెళ్లేటప్పుడు కుక్కలు దాడి చేస్తాయేమో అని ప్రజలు భయపడుతూ వెళ్తున్నారు. అలాంటప్పుడు ఇప్పుడు స్ట్రీట్ లైట్లు కూడా లేక పూర్తిగా చీకటి ఉంటే, కుక్కలు ఎదురైతే ప్రజలు తమ ప్రాణాలను ఎలా కాపాడుకోవాలి అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక ఈ నేషనల్ హైవేకు రెండు వైపులా ఉన్న షాపులు స్ట్రీట్ లైట్లు పనిచేస్తున్న సమయంలోనే కొన్నిసార్లు దొంగతనాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. మరి ఇప్పుడు ఇలా స్ట్రీట్ లైట్లు లేక చీకటిగా ఉన్నప్పుడు ఆ షాపుల భద్రత



పరిస్థితి ఏమిటి? అనుకోకుండా ఏదైనా షాపు దొంగతనానికి గురైతే బాధ్యత ఎవరిది? ఆ షాపు యజమాని నష్టపోతే అతడిని ఎవరు ఆదుకుంటారు? అలాంటి సంఘటనలు జరగకూడదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్ట్రీట్ లైట్లు ఒకసారి రిపేర్ చేస్తే సాధారణంగా నెలలు, సంవత్సరాలు పనిచేయాలి. కానీ ఇక్కడ మాత్రం నెలలో నాలుగు--ఐదు సార్లు చెడిపోతున్నాయి. ఇన్ని సార్లు పని చేసినా సరిగా ఉండకపోవడానికి కారణం ఏమిటి? పని చేసే వర్కర్ల లోపమా? లేక సరైన మెటీరియల్ ఇవ్వకపోవడమా?ఇది నేషనల్ హైవే కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? లేక మున్సిపల్ అధికారుల వైఫల్యమా? ప్రజల ప్రాణాలకు విలువ లేదా?ప్రజలు వేసిన ఓట్లతో ఎన్నికై ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్న పాలకులు ఈ సమస్యపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు? ఈ నిర్లక్ష్యానికి అసలు కారణం ఎవరు? ఏదైనా పెద్ద ప్రమాదం జరిగిన తర్వాతే స్పందిస్తారా? వెంటనే స్ట్రీట్ లైట్లు సరిచేసి ప్రజల భద్రతను కాపాడాలని మక్తల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సదాశివపేట మండలంలో రూ.29 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపనఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి, మార్చి 15,మన మహతి న్యూస్ :**

సదాశివపేట మండలంలోని ముబారక్‌పూర్--ఏ, వెల్టూర్, కొనాపూర్, నాగసన్‌పల్లి గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్‌ఆర్‌ఈజీఎస్) నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.29 లక్షల వ్యయంతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ఈ రోడ్లు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు.గ్రామాల వారీగా కేటాయించిన నిధులు ఇలా ఉన్నాయి: ముబారక్‌పూర్--ఏ గ్రామానికి రూ.7 లక్షలు, వెల్టూర్‌కు రూ.8 లక్షలు, కొనాపూర్‌కు రూ.8 లక్షలు, నాగసన్‌పల్లికి రూ.6 లక్షలు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు కార్యక్రమానికి హాజరయ్యారు.అనంతరం కొనాపూర్ గ్రామానికి చెందిన వార్డ్ సభ్యులు ఆశం, ఆదిల్ ఇద్దరూ గ్రామ సర్పంచ్ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉంటాయని, అనంతరం ప్రజలు గెలిపించిన ప్రతినిధులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.







సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలను పెద్ద పెద్ద వాగ్దానాలతో నమ్మించి అధికారంలోకి వచ్చిందని, ప్రస్తుతం ఏ వర్గాల ప్రజలు కూడా సంతృప్తిగా లేరని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, ఏఈ కోటేశ్వరరావు, ముబారక్‌పూర్ సర్పంచ్ నవీన్ కుమార్, కొనాపూర్ సర్పంచ్ అనిల్ రెడ్డి, వెల్టూర్ సర్పంచ్ తోట కిష్టయ్య, నాగసన్‌పల్లి సర్పంచ్ రవికుమార్, మాజీ సర్పంచులు కిష్టారెడ్డి, శేఖర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన మహతి న్యూస్
సోమవారం,
మార్చి 16, 2026
manamahatinews.com

# లావణ్య విక్రమ్ మ్యారేజ్ రిసెప్షన్ లో నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన లావుడియా పల్లవిరాజు నాయక్.






**హనుమకొండ జిల్లా మార్చి 15 న్యూస్**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల్ నారాయణగిరి లో సునావత్ బుజ్జమ్మ లక్ష్మణ్ కుమార్తె లావణ్య భూక్య సక్కుబాయి జేతారామ్ కుమారుడు విక్రమ్ నారాయణగిరి లో మ్యారేజ్ రిసెప్షన్ లో హాజరై నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన లావుడియా పల్లవి రాజునాయక్ ,లావుడియా వనిత గోవర్ధన్, పోరిక వనిత రవి నాథ్ , సుజాత గులాబ్ సింగ్, మౌనిక మురళి, కమల రమేష్, లక్ష్మణ్ నాయక్, హచ్చులాల్, అనిత రాజన్న, మంజీ నాయక్, శ్రీధర్, సరస్వతి, రాంజీ నాయక్,. రాణి సంతోష్, శ్రీను, హాసింగ్, రఘు, సంతోష్, సునీత, అనిత, వనిత, సుజాత, నవీన్, శ్రీలత, రంగమ్మ కోటియా, బద్రి కిషన్, బోడ బాలమణి రాజేందర్, భూక్య సునీత మోహన్ నాయక్, నీలా శ్రీను, అరుణ నగేష్ రాజేందర్, వెన్నెల నరేష్, ప్రమోద్, విమల జట్ మాల్, పులి రాజు, , లోకేష్, అరుణ్, రాజు, తిరుపతి, కమల హరి సింగ్, చుక్కి శుక్లా నాయక్, ప్రతాప్, మంజీ, కిషన్, అజ్మీరా వెంకటేష్, తిరుపతి, బిల్డర్ రాధా రాజు నాయక్, పావని వెంకన్న, ఝూన్సీ యాకుబ్, రజిత రవీందర్, అరుణ రవీందర్, రాజేశ్వరి విజయ్, రాధిక బాలు, విమల తేజ, గీత కిరణ్, స్వర్ణ వినోద్, బద్రి లచ్చిరాం, రాణి సంతోష్, మంజీ నాయక్, శ్రీను, హాసింగ్, మొదలైన ముఖ్య నాయకులు పాల్గొని లావణ్య విక్రమ్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# రమేష్ నాయక్ అఖిల నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్, లావుడియా పల్లవిరాజు నాయక్, బిజెపి నాను నాయక్.





**హనుమకొండ జిల్లా మార్చి 15 న్యూస్** హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం నివాసి లావుడియా వీరమ్మ బొజ్జ కుమారుడు రమేష్ నాయక్, గుగులోతు లలిత సారయ్య కుమార్తె అఖిల వివాహ మహోత్సవానికి ఎల్లమ్మ గుడి దగ్గర హుస్నాబాద్ కె.జె.ఆర్ గార్డెన్ లో హాజరై శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్, లావుడియా పల్లవి రాజు నాయక్,లావుడియా వనిత గోవర్ధన్, బిజెపి రాష్ట్ర నాయకుడు నాను నాయక్, మురళి నాయక్, బోడ బాలమణి రాజేందర్, భూక్య సునీత మోహన్ నాయక్, నీలా శ్రీను, అరుణ నగేష్ రాజేందర్, వెన్నెల నరేష్, ప్రమోద్, విమల జట్ మాల్, పులి రాజు, మీసేవ కిషోర్, లోకేష్, అరుణ్, రాజు, తిరుపతి, కమల హరి సింగ్, చుక్కి శుక్లా నాయక్, ప్రతాప్, మంజీ, కిషన్, అజ్మీరా వెంకటేష్, తిరుపతి, బిల్డర్ రాధా రాజు నాయక్, పావని వెంకన్న, ఝూన్సీ యాకుబ్, రజిత రవీందర్, మొదలైన ముఖ్య నాయకులు పాల్గొని రమేష్ అఖిలను దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# కాన్షీరామ్ సేవలు బహుజన సమాజానికి మార్గదర్శకం

**కీసరలో 214వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహణ**







**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర సర్కిల్ కీసర మార్చి 15:** బహుజనులకు ఆత్మగౌరవాన్ని, రాజకీయ ప్రాధాన్యతను కల్పించిన మహనీయుడు మాన్యశ్రీ కాన్షీరామ్ అని సామాజిక సేవా కార్యకర్త సన్నాల బాబాచారి కొనియాడారు. కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కీసర కేంద్రంలో 214వ వారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సంపల్లి గ్రామానికి చెందిన బాబాచారి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు నాయకులు కీసరలోని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబాచారి మాట్లాడుతూ కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ్ మరియు కమిటీ సభ్యులు అంకితభావంతో నిర్వహిస్తున్న జ్ఞానమాల కార్యక్రమం మెడ్చల్ జిల్లావ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందడం అభినందనీయ మన్నారు.బహుజన నాయకుడి సేవలు స్మరణీయం1934లో జన్మించిన కాన్షీరామ్ భారతదేశంలోని దళితులు మరియు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన మహానేత అని ఆయన పేర్కొన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ స్థాపకుడిగా, "బహుజన్ నాయక్"గా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. సామాజిక న్యాయం మరియు రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి బలోపేతం చేసిన ఘనత ఆయనదేనని బాబాచారి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు పులిపాక తిరుపతి, బొల్లి మహేష్, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శులు సుమన్ బన్నీ, గంగి ఆంజనేయులు, మంచాల మహేష్, తాళ్ళ కిరణ్ పాల్గొన్నారు. అలాగే ముఖ్య సలహాదారులు దాయర బాల్ నర్సింహ, రాగుల రమేష్ ముదిరాజ్, కీసర బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చినింగని బాల్‌రాజ్, మాజీ అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, తుడుం శ్రీనివాస్, నాయకులు మొరుగు క్రాంతికుమార్, అక్కపల్లి అశోక్, గాలిగళ్ల శ్రీనివాస్, దాయర శ్రీనివాస్, నరేందర్ నాయి, బోడ నరేశ్, మొరుగు మహేష్, పుండ్రు రాకేష్, తుడుం బాలకృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాగారం--రాంపల్లి కాలనీల అభివృద్ధికి ఐక్య కార్యాచరణ

**- కాలనీల సంక్షేమ సంఘాల జనరల్ బాడీ సమావేశంలో కీలక నిర్ణయాలు**






**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం మార్చి 15:** నాగారం మరియు రాంపల్లి ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ఆయా ప్రాంతాల కాలనీల సంక్షేమ సంఘాలు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాయి. ఆదివారం నిర్వహించిన వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యదర్శుల జనరల్ బాడీ సమావేశం కీలకంగా సాగింది. కాలనీల్లో నెలకొన్న మౌలిక సదుపాయాల కొరత, నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు.ఐక్య నాయకత్వం -- సమిష్టి కార్యాచరణకాలనీల అభివృద్ధి పనులను సమన్వయం చేయడంతో పాటు స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి బలంగా తీసుకెళ్లేందుకు సభ్యులందరూ కలిసి ఒక నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఐక్య నాయకత్వం రాంపల్లి, నాగారం పరిధిలోని ప్రధాన సమస్యలైన అధ్వాన్నమైన రహదారులు, అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల కొరత మరియు పారిశుధ్య సమస్యల పరిష్కారానికి కృషి చేయనుంది.ప్రభుత్వ విభాగాలతో సమన్వయంసకాలంలో సమస్యల పరిష్కారం కోసం సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలు, ఉన్నతాధికారులతో కమిటీ నిరంతరం సమన్వయం చేసుకుంటుందని ప్రతినిధులు తెలిపారు. ఐక్యత, పారదర్శకత మరియు అంకితభావంతో పని చేస్తూ నాగారం--రాంపల్లి ప్రాంతాలను జిల్లాలోనే ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.
ఈ సమావేశంలో రెండు ప్రాంతాలకు చెందిన కాలనీల ప్రతినిధులు, స్థానిక సామాజిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్త కమిటీకి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.

# తిరువూరు షాదీ ఖానా ( ముస్లిం కమ్యూనిటీ హాల్ ) నూతన పాలక వర్గానికి పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ప్రత్యేక అభినందనలు

**--షాదీ ఖానా కమిటీ చైర్మన్ గా - షేక్ ఉమర్!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 16**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలో గల షాదీఖానా (ముస్లిం కమ్యూనిటీ హాల్) నూతన పాలకవర్గం ఏర్పాటైన సందర్భంగా నియమితులైన వారికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) విజయవాడ ఎంపీ కార్యాలయం లో నియామక పత్రాన్ని అందించారు.
తిరువూరు పట్టణంలోని షాదీ ఖానా (కమ్యూనిటీ హాల్) నూతన పాలకవర్గం షాదీ ఖానా చైర్మన్ నియమితులైన షేక్ ఉమర్ ని మరియు కమిటీ సభ్యులైన షేక్ మస్తాన్,షేక్ మస్తాన్ (టైల్స్) షేక్ లాల్ మొహమ్మద్,షేక్ హసీనా (సెంట్రింగ్ జానీ) వీరిని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ నందు చిన్ని అభినందనలు తెలియజేసారు.
ఈ కార్యక్రమం లో తిరువూరు పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ హుస్సేన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ జేడిమళ్ల సత్యవతి,రాష్ట్ర బీసీ సెల్ నాయకులు కందిమళ్ళ శేషగిరిరావు పర్వతం శ్రీనివాసరావు,ఎస్సీ సెల్ నాయకులు గత్తం నాగేశ్వరరావు మోదుగు వెంకటేశ్వరరావు, పెరుమాళ్ళ నిరంజన్ దుక్కిపాటి కాళీ వరప్రసాద్,యువత నాయకులు షేక్ హుస్సేన్, కందిమళ్ళ సాయి సుమిత్,రామ కోటమ్మ ,మరియు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య స్థాపకులు డాక్టర్ మాన్య వార్ కాన్షిరాం జయంతి నివాళులు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ గంపలగూడెం న్యూస్,మార్చి.16**

**జయంతి సందర్భంగా ఘన నివాళులు**



కాన్సిరాం కి భారతరత్న ప్రకటించాలి ఎస్సీ సంక్షేమ సంఘం
గంపలగూడెం మండల కేంద్రంలో ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బహుజన రాజ్య సాధకులు డాక్టర్ మాన్యవార్ కాన్సిరాం జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది.భారతదేశంలో వేల సంవత్సరాలు అన్ని రంగాల్లో అన్యాయానికి, అణచివేతకు వివక్షతకు గురవుతున్న ప్రజలకు సమాజంలో గౌరవం పొందే విధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తుది శ్వాస వరకు పోరాడినారు.డాక్టర్ మాన్యవార్ కాన్సిరాం పూలే,అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా భారతదేశంలో మెజారిటీ ప్రజలైన బహుజనులకు రాజ్యాధికారాన్ని సాధించారు. మినీ ఇండియా గా పిలవబడే అతిపెద్ద ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి షెడ్యూలు కులాల మహిళను 4,సార్లు ముఖ్యమంత్రిగా చేసిన ఘనత మాన్యవార్ కాన్సిరాం గారిది రాజ్యాంగ హక్కులను కాపాడుతూ ఉన్నతమైన ఉద్యోగాన్ని వదిలి,వివాహం లేకుండా మరియు తన తల్లిదండ్రుల కుటుంబాన్ని వదులుకొని మెజారిటీ ప్రజలైన బహుజనులకు దేశ రాజ్యాధికారం లో ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా కోసం తన తుది శ్వాస వరకు పోరాడిన మహా గొప్ప నాయకుడు కాన్సిరాం వారి జన్మదినం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు గద్దల ఆదాం,మెరుగు రంజిత్ కుమార్,వేల్పుల కృష్ణారావు,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వెగ్గలం శంకరాచారి, బీసీ.నాయకులు జె.శ్రీను పాల్గొన్నారు

# హ్యాపీ సండే లో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం: సర్పంచ్ తాటి అనిత



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** హ్యాపీ సండే కార్యక్రమం సందర్భంగా ఆదివారం లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీలో పంచాయతీ పారిశుధ్య సిబ్బంది మరియు నీటి పంపు నిర్వాహకులను సర్పంచ్ తాటి అనిత శాలువాలతో సత్కరించి బహుమతులను అందజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి,పాలకవర్గ సభ్యులు, సహాయక నర్సు, ఆశ కార్యకర్తలు, గ్రామ సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హ్యాపీ సండే కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** హ్యాపీ సండే కార్యక్రమం సందర్భంగా ఆదివారం అశోక్ నగర్ కాలనీ గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ సిబ్బంది మరియు నీటి పంపు నిర్వాహకులను శాలువాలు, బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని అశోక్ నగర్ కాలనీ సర్పంచ్ జర్పుల దేవి నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు, సహాయక నర్సు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, గ్రామ సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు టి.ఎన్.ఆర్ ట్రస్ట్ తోఫా కిట్స్ పంపిణీ



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ కూలీ లైన్లో 79 మంది పేద ముస్లిం మైనార్టీ కుటుంబాలకు 14 రకాలతో కూడిన రంజాన్ తోఫా కిట్స్‌ను టి.ఎన్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సీనియర్ సభ్యులు నారాటి ప్రసాద్, 55వ డివిజన్ కార్పొరేటర్ సింగర్ హరిహరన్, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్, మాజీ కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి, ట్రస్ట్ ఆర్గనైజర్స్ తాండ్ర నాగబాబు, రాము, పుల్లారావు, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టి.ఎన్.ఆర్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని, ముస్లింలతో పాటు హిందూ, క్రైస్తవుల పండుగల సందర్భంగా కూడా పేదలకు సహాయం అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ అధినేత తాండ్ర వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# హెల్పింగ్ హాండ్స్ మామిడి నరేంద్ర (నాని) ఆధ్వర్యంలో 10-వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,మార్చి. 16**



ఏ.కొండూరు మండలం కంభంపాడు గ్రామంజిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతూ పబ్లిక్ పరీక్షలు రాయబోయే విద్యార్థిని విద్యార్థులకు తిరువూరు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ మామిడి నరేంద్ర (నాని)ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారుఈ సందర్భంగా నరేంద్ర (నాని) మాట్లాడుతూ జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని, అందరూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత విద్యాభ్యాసానికి దారులు తెరవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.

జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ జే.ఆదిశేషు మాట్లాడుతూ పరీక్షల ముందు విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందజేయడం అభినందనీయమని,విద్యార్థులకు ఇది ప్రోత్సాహాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షలలో అనుసరించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్ మాస్టర్ జె.ఆదిశేషు,హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ మామిడి నరేంద్ర (నాని), బి.వి.ఆర్,కొప్పుల సౌరి, మలమంటి ఏలియా బాబు, కొంగల కృష్ణ,మద్దిబోయిన నరేష్, కోలా సునీల్ బాబు,కోట కృష్ణ, వెంకటరత్నం,గుంజా వెంకీ,బంటి భాయ్,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లిలో పంచాయతీ కార్మిక సిబ్బందికి సన్మానం



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవిపల్లి మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీలో ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుధ్య సేవలు అందిస్తున్న బహుళ ప్రయోజన కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారికి కొబ్బరినూనె, సబ్బులు, సర్ఫ్ తదిర అవసరమైన సామాగ్రిని అందజేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమని గ్రామ సర్పంచ్ తాటి అనిత తెలిపారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సాంబయ్య,గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొని కార్మికులను అభినందించారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచ్ సూచించారు.

# సంగారెడ్డిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రెస్‌మీట్

## అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరై సూచనలు ఇవ్వాలి: మంత్రి

**సంగారెడ్డి, మార్చి 15, మన మహతి న్యూస్ :**



రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంగారెడ్డిలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజల తరపున కేసీఆర్‌కు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నానని, అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రభుత్వానికి సలహాలు, సూచనలు



ఇవ్వాలని కోరారు.

గత అసెంబ్లీ సమావేశాల్లో కేసీఆర్ వచ్చి కొద్దిసేపట్లోనే వెళ్లిపోయారని, ఈసారి అయినా పూర్తి స్థాయిలో సమావేశాలకు హాజరుకావాలని మంత్రి అన్నారు. ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఇచ్చే సూచనలను ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీకి 11 సీట్లు వచ్చినప్పటికీ వారికి ప్రతిపక్ష హోదా లేదని, కానీ తెలంగాణలో మాత్రం బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా ఇచ్చామని గుర్తు చేశారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను కేసీఆర్ ప్రస్తావిస్తే ఆయనకే గౌరవం పెరుగుతుందని వ్యాఖ్యానించారు.

మాజీ మంత్రి కేటీఆర్ మూసీ నదిపై ప్రజెంటేషన్ ఇవ్వడం చూసి నవ్వు వస్తుందని అన్నారు. మూసీ సమస్య వల్ల నల్గొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫ్లోరైడ్ సమస్యతో గతంలో నల్గొండ ప్రజలు ఎంతగా బాధపడ్డారో అందరికీ తెలిసిందే అన్నారు.

అలాగే గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన దొడ్డు బియ్యం ప్రజలు తినలేదని, రేషన్ డీలర్లకే అమ్ముకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందజేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు

# కీసరలో హేమాద్రి వేంకటేశ్వర స్వామి దర్శించిన మంత్రి సీతక్క





**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర సర్కిల్ కీసర మార్చ్ 15:** రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి అనసూయ సీతక్క ఆదివారం కీసర మండలం లో పర్యటించారు. ఈ సందర్భంగా రాంపల్లిదాయర పరిధిలోని వెంకులోని గుట్టపై వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ హేమాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయం లో స్వామివారిని దర్శించుకున్నారు.పూర్ణకుంభంతో ఘన స్వాగతం ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి సీతక్కకు ఆలయ అర్చకులు, అధికారులు మరియు స్థానిక నాయకులు పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆమెకు వేదాశీర్వచనం అందించి, స్వామివారి శేషవస్త్రం మరియు తీర్థప్రసాదాలను అందజేశారు.

ప్రజా సంక్షేమమే మా లక్ష్యందర్శనం అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ ప్రకృతి రమణీయత మధ్య కొండపై కొలువైన హేమాద్రి వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని తెలిపారు. తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని స్వామివారిని ప్రార్థించానని పేర్కొన్నారు.సందడిగా వెంకులోని గుటుంత్రి పర్యటన సందర్భంగా వెంకులోని గుట్ట పరిసరాల్లో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి రాకను పురస్కరించుకొని పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేదుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.**



**మన మహతి న్యూస్ ప్రతినిధి.** . జడ్చర్ల మిడ్జిల్ మండలం బోయినపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.గతంలో కరెంటు పోల్ కావాలాన్నా యేండ్లకు యేండ్లు పట్టేదని, ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయి గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తక్షణమే స్పందించే ప్రభుత్వం వచ్చిందన్నారు.పని మీద ఉన్న ధ్యాస నాయకుడు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అని పేర్కొన్నారు. మీకు నాణ్యమైన 3 ఫేస్ విద్యుత్ రావాలని అనిరుధ్ రెడ్డి చేసిన కృషి అభినందనీయమన్నారు.స్వపక్షం లో ఉన్నా అసెంబ్లీ లో గట్టిగా కొట్లాడే వ్యక్తి అనిరుధ్ అని మంత్రి కొనియాడారు.గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి తేడా గమనించాలని ప్రజలకు సూచించారు. ఒక్కో సబ్ స్టేషన్ కు 3 కోట్ల 5 లక్షల బడ్జెట్ తో మొత్తం ఈ నియోజకవర్గానికి ఈ రెండేళ్లల21 సబ్ స్టేషన్ లు వచ్చాయని తెలిపారు.ఇంకా కొన్ని ప్రభుత్వ స్కూళ్లలో టాయిలెట్ లు లేక బాలికలు అవస్థలు పడుతున్నారని యుద్ధ ప్రాతిపదికన వెంటనే టాయిలెట్ ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు.త్వరలో జడ్చర్ల లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ రాబోతుందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చొరవతో జడ్చర్ల లో ట్రిపుల్ ఐటీ వచ్చిందన్నారు. అభివృద్ధి కేవలం ఎన్నికల ముందు కాకుండా నిరంతరాయంగా ప్రజా ప్రభుత్వం చేపడుతుందని స్పష్టం చేశారు.ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తర్వాత దృష్టి మొత్తం అభివృద్ధి పైనే ఉండాలన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతీ పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. మనకు ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా ప్రతీ ఒక్కరు పని చేయాలని ప్రజా ప్రతినిధులను ఉద్దేశించి మంత్రి వాకిటి శ్రీహరి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి, మహబూబ్నగర్ కలెక్టర్ కుష్బూ గుప్తా, బోయినపల్లి సర్పంచ్ శశికళ తదితరులు పాల్గొన్నారు

# లారీ యాక్సిడెంట్లో ప్రమాదానికి గుర్రై చెయ్యి పోగొట్టుకున్న నాగమణి ని ప్రభుత్వం ఆదుకోవాలి

**అత్యవసర చికిత్స - ఆర్థిక సహాయము అందించండి!**
**మన మహతి మహతి దినపత్రిక జర్నలిస్టు బ్రమరాంబ!**





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.16**

తిరువూరు మండలం ఆంజనేయపురం గ్రామానికి చెందిన చెందిన బొల్లేపోగు నాగమణి (వయస్సు 30, సంవత్సరాలు)కి తీవ్రమైన ప్రమాదం జరిగింది. ఆమె అంజనేయపురం గ్రామం, తిరువూరు మండలం కు చెందిన వారు ఆమెకు ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబం చాలా పేదది,రోజువారి కూలి పని చేసి జీవనం సాగిస్తున్నారు. 13-03-2026 ఉదయం,పని ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా లక్ష్మీపురం ప్రాంతంలో ఒక లారీ ఏపీ - 16 టీ.ఎఫ్,5369 నెంబర్ గల లారీ వారి ఆటోను ఢీకొట్టగా ఈ ప్రమాదంలో నాగమణి కుడి చేయి పూర్తిగా తెగిపోయింది.ప్రస్తుతం ఆమెను అత్యవసరంగా విజయవాడలోని సన్ రైజ్ హాస్పిటల్ లో చేర్పించారు. డాక్టర్లు ఆమె ప్రాణాలు కాపాడేందుకు వెంటనే చికిత్స చేయాల్సి ఉందని చెప్పారు.హాస్పిటల్ వారు చికిత్స కోసం సుమారు 8,00,000 (8 లక్షలు) ఖర్చు అవుతుందని చెప్పారు.

ఈ పేద కుటుంబానికి అంత పెద్ద మొత్తాన్ని సమకూర్చుకోవడం అసాధ్యం.ముగ్గురు చిన్న పిల్లల భవిష్యత్తు ఇప్పుడు మన సహాయం మీదే ఆధారపడి ఉంది.దయచేసి మీకు సాధ్యమైనంత సహాయం చేయండి.

ఈ కుటుంబానికి పెద్ద సహాయం అవుతుంది అని మన మహతి ప్రతినిధి భ్రమరాంబ ప్రకటన ద్వారా తెలిపారు.ఒక తల్లి జీవితం కాపాడటానికి మనం అందరం కలిసి సహాయం చేద్దాం. నా వంతు పేపర్ ప్రకటన సహాయం!మీ వంతు ఆర్థిక సహాయం!మరికొందరు చికిత్స!సహాయం అందించాలని మన మహతి దినపత్రిక జర్నలిస్ట్ భ్రమరాంబ తెలిపారు

# జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలో ఘనంగా ఇఫ్తార్ విందు

**హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ.**











**సంగారెడ్డి, మార్చి 15,మన మహతి న్యూస్ :**
రంజాన్ మాసం సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని మిలాద్ గ్రౌండ్‌లో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ శేట్కార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సహనం, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జగ్గారెడ్డి మా అందరి అభిమాన నాయకుడని, ఎవరు ఆపదలో ఉన్నారని తెలిసినా వెంటనే సహాయం చేసే గొప్ప మనసున్న వ్యక్తి అని అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగ్గారెడ్డి మానవత్వం కలిగిన నాయకుడని, తాను గతంలో అనేక ఇఫ్తార్ విందుల్లో పాల్గొన్నప్పటికీ ఇంత ఘనంగా నిర్వహించిన కార్యక్రమాన్ని ఇక్కడే చూసానని అన్నారు.మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయా చైతన్య రెడ్డి, భరత్ సాయి రెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనితా సంతోష్, వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, నాయకులు ఆంజనేయులు, సంతోష్, కిరణ్, మహేష్, శ్రీకాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన టీడీపీ ఎంపీ.. అనర్హత వేటు వేయాలని వైఎస్ షర్మిల డిమాండ్



**ఏలూరు:** టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఒక ఎంపీ అయ్యి ఉండి డ్రగ్స్ పార్టీలో పట్టుబడటం సిగ్గుచేటని విమర్శించారు. ఆ ఎంపీపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ.. ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే, ఇక్కడ ఎంపీ కొకైన్‌తో విందు, చిందులు దారుణమన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తారా..? అని ప్రశ్నించారు. తన పార్టీ ఎంపీకి డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ వచ్చింది కదా.. ఇప్పుడు చంద్రబాబు ఏం చర్యలు తీసుకుంటారని నిలదీశారు.డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన ఎంపీ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని, యువతను డ్రగ్స్ వాడమని ప్రోత్సహిస్తున్నారా..? అని షర్మిల మండిపడ్డారు. ఓట్లు వేసి గెలిపించిన ఏలూరు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తన ఎంపీపై చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని షర్మిల సవాల్ చేశారు.

## నాయకుడు ఉద్భవిస్తున్నాడు నారా లోకేష్‌పై నాగబాబు ప్రశంసలు

రాజకీయాలలో విమర్శలు, ప్రతి విమర్శలు, ప్రశంసలు అనేవి సహజం. పక్క పార్టీ నేతలపై విమర్శలు గుప్పించే నేతలు, తమ పార్టీ నేతలపై ప్రశంసలు కురిపిస్తుంటారు. అలాగే భాగస్వామ్య పార్టీ నాయకులను కూడా కొనియాడుతుంటారు. ఈ క్రమంలోనే ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మీద.. జనసేన ఎమ్మెల్సీ నాగబాబు ప్రశంసలు కురిపించారు. తెలుగుదేశం పార్టీ నుంచి నాయకుడు ఉద్భవిస్తున్నాడంటూ నాగబాబు నారా లోకేష్ మీద ప్రశంసల జల్లు కురిపించారు. సోషల్ మీడియా వేదికగా నాగబాబు చేసిన ఈ ట్వీట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తారని.. సీఎంగా నారా లోకేష్ బాధ్యతలు తీసుకుంటారంటూ సోషల్ మీడియాలో ఇటీవలి కాలంలో ప్రచారం జరుగుతోంది. మరోవైపు చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తే.. పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని తోట త్రిమూర్తులు వంటి కాపు నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే నారా లోకేష్‌ను పొగుడుతూ నాగబాబు ట్వీట్ చేయడంపై నెటిజన్లు పలు కామెంట్లు పెడుతున్నారు. దీంతో నాగబాబు చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.నాగబాబు ట్వీట్‌లో ఏముందంటే.ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని తారకరామానగర్



మండల పరిషత్ స్కూలులో మధ్యాహ్న భోజనం బాగోలేదని విద్యార్థులు చెప్తున్న వీడియో.. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనిపై స్పందించిన మంత్రి నారా లోకేష్.. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ఆహార నాణ్యత తక్కువగా ఉందనే విషయం తనకు తెలిసిందని.. ఈ విషయంపై ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశామంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. కమిటీ నివేదిక ఆధారంగా మధ్యాహ్న భోజనం తయారుచేసే ఏజెన్సీని మార్చామని.. ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.మధ్యాహ్న భోజన పథకంపై పర్యవేక్షణ మరింత పెంచుతామని.. లీప్ యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాన్ని తెలుసుకుంటామన్నారు. దీంతో సమస్యలను వెంటనే గుర్తించవచ్చని నారా లోకేష్ ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పారు. మంత్రి నారా లోకేష్ ట్వీట్‌ను రీట్వీట్ చేసిన ఎమ్మెల్సీ నాగబాబు.. మధ్యాహ్న భోజనంలో పొరపాటు జరిగితే, అది పాఠశాల తప్పు అయినప్పటికీ మంత్రి లోకేష్ బాధ్యత తీసుకున్నారని ప్రశంసించారు. టీడీపీ నుంచి బాధ్యతాయుతమైన నాయకుడు ఉద్భవిస్తున్నాడంటూ ట్వీట్ చేశారు."మైలవరంలోని తారకరామనగర్ మండల పరిషత్ మోడల్ స్కూల్‌లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో ఒక పొరపాటు జరిగింది. అది పాఠశాల తప్పిదమే అయినప్పటికీ, విద్యా మంత్రి నారా లోకేష్ క్షమాపణలు చెప్పారు. నిజమైన బాధ్యతను చూపిస్తున్నారు. ఇది శ్రద్ధ వహించే నాయకుడి లక్షణం. టీడీపీ నుంచి బాధ్యతాయుతమైన నాయకుడు ఉద్భవిస్తున్నాడు" అంటూ నాగబాబు చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## ఏపీ ప్రజలకు తీపి కబురు.. క్యూలో నిలబడే పనిలేదు, వాట్సాప్ నుంచే హాస్పిటల్ ఓపీ రిజిస్ట్రేషన్లు

ఏపీ ప్రభుత్వం పేదలకు మరో తీపి కబురు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ పౌర సహాయక సేవ వ్యవస్థ 'మన మిత్ర' వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా ఇక నుంచి ఆరోగ్య సేవలు కూడా పొందవచ్చు. ఈ నంబర్‌కు వాట్సప్‌లో 'ఝఱ' అని మెసేజ్ చేస్తే చాలు.. పొందాల్సిన ఆరోగ్య సేవల మెనూ డిస్‌ప్లే అవుతుంది. అందులో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ అపాయింట్‌మెంట్ సేవలు (ఓఆర్ఎస్)ను ఎంచుకుంటే.. సంబంధిత జిల్లా, ఆసుపత్రి, విభాగం, తదితర ఆప్షన్లు కన్పిస్తాయి. ఆధార్‌తో అనుసంధానమైన ఫోన్ నంబర్ నమోదు చేయగానే ఓటీపీ వస్తుంది. దాని ద్వారా లాగిన్ కావాల్సి ఉంటుంది.ఆ తర్వాత మీ పూర్తి పేరు, పుట్టిన తేదీ, ఈ-మెయిల్, అడ్రస్, పిన్ కోడ్, జిల్లా, రాష్ట్రం తదితర వివరాలు సమర్పించాలి. ఈ ప్రక్రియ తర్వాత టోకెన్ నంబర్ జనరేట్ అవుతుంది. చివరి నాలుగు నంబర్లు నమోదు చేస్తే.. హాస్పిటల్‌లో అపాయింట్‌మెంట్ బుక్ అవుతుంది. దాని ఆధారంగా కేటాయించిన సమయంలో హాస్పిటల్ వెళ్లి వైద్యసేవలు పొందొచ్చు. ఇప్పుడున్న పద్ధతిలో రోగి లేదా రోగి బంధువు ఆసుపత్రికి వెళ్లి ఓపీ టోకెన్ కోసం వరుసలో నిల్చోవాలి. డాక్టర్లను సంప్రదించాక మందుల కోసం మరోసారి




క్యూలైన్‌లో నిల్చోవాలి. పైగా వెళ్లిన రోజు ఆ స్పెషలిస్ట్ డాక్టర్ అందుబాటు, మందుల లభ్యతపై సరైన సమాచారం లేకపోతే హాస్పిటల్ వెళ్లినా, పని కావటం లేదు. ఈ విధానం ద్వారా ఆ సమస్యలకు చెక్ పడనుంది.మన మిత్ర వాట్సప్‌లో ఆరోగ్య కార్డు సేవలు అనే ఆప్షన్ ఎంచుకుంటే.. అందులో ఎన్టీఆర్ వైద్య సేవా ఆరోగ్య కార్డుకు సంబంధించిన సేవలు కనిపిస్తాయి. ఎన్టీఆర్ వైద్య సేవా కార్డు అప్‌డేషన్, ఎన్టీఆర్ వైద్యసేవ కార్డు స్టేటస్ తెలుసుకోవచ్చు. అప్‌డేషన్ కోసం ఫిర్యాదు నమోదు చేసి, అవసరమైన పత్రాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. జిల్లాలో ఎన్టీఆర్ వైద్య సేవ కింద చికిత్స అందిస్తున్న హాస్పిటల్స్, ఆరోగ్య సేవల వివరాలు సులువుగా తెలుసుకోవచ్చు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటల్‌గా భద్రపరిచే ప్రక్రియను తాజాగా చంద్రబాబు ప్రభుత్వం ప్రారంభించింది. 'నో యువర్ ఆభా' ఆప్షన్ ఎంచుకుని, మొబైల్, ఆధార్ నంబర్లు నమోదు చేయగానే ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ నమోదుచేసి లాగిన్ కాగానే.. రోగి పేరు, వయసు, ఆభా సంఖ్య, అడ్రస్ ప్రత్యక్షమవుతాయి. ఏ హాస్పిటల్ నుంచైనా, ఎక్కడి నుంచైనా ఆరోగ్య సేవలు పొందాలనుకునేవారు 14 అంకెల ఆభా సంఖ్యను పొందే వీలును కల్పించారు.

## జనసేన బలోపేతానికి కృషి



**విశాఖపట్నం, మార్చి15 :** జనసేన పార్టీ బలోపేతానికి అన్నివిధాలుగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ, ఆ పార్టీ జనరల్ సెక్రటరీ నాగబాబు వ్యాఖ్యానించారు. (ఆదివారం) విశాఖపట్నం పర్యటనలో భాగంగా కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో నాగబాబు పాల్గొని మాట్లాడారు. పార్టీ కుటుంబం లాంటిదని.. హై కమాండ్ ఆదేశిస్తే స్థానిక ఎన్నికల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. జనసేన సభ్యత్వం నమోదుకు అన్నివర్గాల ప్రజలు ముందుకు వస్తున్నారని వివరించారు. గతంలో కంటే సభ్యత్వం రెట్టింపు అయిందని నాగబాబు పేర్కొన్నారు.విశాఖపట్నంలోని మధురవాడలో 7వ వార్డు జనసేన పార్టీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నాగబాబు, భీమిలి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ సందీప్ పంచకర్ల హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు భారీగా పాల్గొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాగబాబు పిలుపునిచ్చారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. శిలాతోరణం వరకు క్యూలైన్



**తిరుమల :** వారంతపు సెలువు దినాల కారణంగా తిరుమల ( ) లో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు( ) నిండి శిలాతోరణం వరకు క్యూలైన్‌లో నిలబడి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు.కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని 85,132 మంది భక్తులు దర్శించుకోగా 38,855 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీ ఆదాయం రూ. 3.62 కోట్లు వచ్చిందన్నారు.

## ఎస్ఐఆర్.. బీజేపీ తెచ్చిన పథకం కాదు: ఏపీ బీజేపీ చీఫ్

**విజయవాడ, మార్చి15:** ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) అనేది ప్రతి ఏటా జరిగే నిరంతర ప్రక్రియ అని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ స్పష్టం చేశారు. కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాల తొలగింపు ప్రక్రియ జరుగుతూ ఉంటుందన్నారు. ఆదివారం విజయవాడలో ఎస్ఐఆర్‌పై ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ చీఫ్ పి.వి.ఎన్.మాధవ్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ అనేది బీజేపీ లేదా కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన పథకం కాదని తెలిపారు. ఇది 2002 నుండి అమల్లో ఉందని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా ఇది జరిగిందని వివరించారు. ఈసారి ఆధునిక టెక్నాలజీ వినియోగించడం వల్ల ఓటర్ల జాబితాలో అనర్హుల తొలగింపు ప్రక్రియ పారదర్శకతతో జరుగుతోందని చెప్పారు.బిహార్ ఎన్నికల సమయం లో దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరిగిందని గుర్తు చేశారు. ప్రతిపక్షాలు దీనిపై అనవసర రాద్ధాంతం చేశాయని చెప్పుకొచ్చారు. పార్లమెంటులో ఈ అంశంపై స్పష్టతనిస్తూ ప్రతిపక్షాల విమర్శలను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తిప్పికొట్టారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఎస్ఐఆర్‌పై చర్చించామన్నారు. న్యూఢిల్లీలోని ఎలక్షన్ కమిషనర్ కార్యాలయం



ముందు గత మూడు రోజులుగా ధర్నా జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే నాలుగు రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ పూర్తయిందని.. మరో 22 రాష్ట్రాల్లో ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ మహత్తర కార్యక్రమం ప్రారంభం కాబోతుందని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ సైతం చురుగ్గా పాల్గొనేలా.. ఈ యజ్ఞాన్ని దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్లేలా అందరూ కృషి చేయాలని ఏపీ బీజేపీ చీఫ్ పిలుపునిచ్చారు. వ్యవస్థలో అందరూ భాగస్వామ్యం పంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ వర్క్‌షాప్ ఏర్పాటు చేశామన్నారు. జిల్లా అధ్యక్షులు, జోనల్ ఇన్‌ఛార్జ్‌లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులను కలిపి బీఎల్‌ఏ 1లను నియమించామని చెప్పారు. ఎన్నికల సమయంలో ఒక ఎమ్మెల్యే అభ్యర్థి ఓటర్ల కోసం ఎంత కష్టపడతారో, అంతకంటే ఎక్కువగా ఈ 90 రోజులు పనిచేయాలని బీఎల్‌ఏ 1లకు ఆయన సూచించారు.మనమందరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనిపై ఇప్పటికే నేషనల్ వర్క్‌షాప్ ఢిల్లీలో పూర్తయిందని తెలిపారు. విజయవాడ వేదికగా జరగనున్న స్టేట్ వర్క్‌షాప్‌లో శ్రీకాంత్ శర్మ ప్రెజెంటేషన్ ఇస్తారన్నారు. దేశవ్యాప్తంగా జరగబోయే ఈ ప్రక్రియలో మన భాగస్వామ్యం చాలా కీలకమనేది అందరూ గుర్తుంచుకోవాలని బీఎల్‌ఏలకు ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు.

## ఎప్‌సెట్ అనుకున్నంత ఈజీ కాదు ఆ విధానాన్ని నమ్ముకుంటే నష్టం తప్పదు

జేఈఈ మెయిన్‌కు సన్నద్ధమవుతున్నామని, అడ్వాన్స్‌డ్ రాయబోతున్నామని, ఎప్‌సెట్ (ఈఏపీసెట్)ది ఏముందిలే చాలా సులభమని ఎంతో మంది విద్యార్థులు భావిస్తుంటారని ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. శిక్షణా సంస్థలు సైతం అలాంటి భావననే నూరిపోస్తుంటాయని, అలా అనుకుంటే ర్యాంకులో వెనకబడిపోవడం ఖాయమని అన్నారు. ఈ సంవత్సరం ఇంటర్ పూర్తి చేసుకున్న బైపీసీ, ఎంపీసీ స్టూడెంట్స్ ఇక నుంచి ఎక్కువ మంది జేఈఈ మెయిన్‌తో పాటు ఎప్‌సెట్‌పై దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో ఎప్‌సెట్‌పై స్టూడెంట్స్?లో ఉన్న అభిప్రాయాల గురించి విజయ కుమార్ రెడ్డితో 'ఈటీవీ భారత్' మాట్లాడింది.100 శాతం మార్కులు రాకపోవడం గమనార్హం : జేఈఈ మెయిన్‌కు సన్నద్ధం అయితే ఎప్‌సెట్‌కు ప్రిపేర్ అయినట్లే అని అనుకుంటారని, అందులో వాస్తవం మెయిన్‌కు, ఎప్‌సెట్‌క20-25 శాతం మంది కనీస మార్కులు సాధించడం లేదు - ఇంజినీరింగ్ విభాగంలో సగం మార్కులు దాటేది 1 శాతం మందికే - ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.విజయ కుమార్ రెడ్డు చాలా తేడా ఉందని విజయకుమార్‌రెడ్డి అన్నారు. మెయిన్‌లో 75 ప్రశ్నలే ఉంటాయని, ఎప్‌సెట్‌లో 160 ప్రశ్నలుంటాయని, సమయం మాత్రం ఒకటేనని గుర్తు చేశారు. జేఈఈ మెయిన్‌లో 100 శాతం మార్కులు వస్తుంటాయని, ఎప్‌సెట్‌లో మైనస్ మార్కులు లేకున్నా గత నాలుగు సంవత్సరాల్లో 100 శాతం మార్కులు రాకపోవడం గమనార్హమని తెలిపారు.ఎప్‌సెట్‌లో టైంతో పోటీపడితే తప్ప అన్ని ప్రశ్నలకు జవాబులు గుర్తించలేరని, 160కి 40 తెచ్చుకుంటే అర్హత సాధించినట్లు అని, అయినా 20 నుంచి 25 శాతం మంది పాస్ కావడం లేదని పేర్కొన్నారు. అంతేకాదు 50 శాతం మార్కులు (80) దాటిన వారు చాలా తక్కువ ముంది ఉంటున్నారని అన్నారు. గత సంవత్సరం ఇంజినీరింగ్‌లో 2.07 లక్షల మంది



పరీక్ష రాస్తే 2613 మంది (1.26 శాతం), అగ్రికల్చర్-ఫార్మసీలో 81 వేల మందిలో 2,726 మందికే(3.35 శాతం) 80 మార్కులు దాటాయని గుర్తు చేశారు.సిలబస్ అనేక సంవత్సరాల నుంచి మారలేదు : 2022, 2023 సంవత్సరంలో ఇంజినీరింగ్ విభాగంలో ఉత్తీర్ణత శాతం వరుసగా 80.42, 80.34 శాతం ఉండగా 2024, 2025 సంవత్సరంలో అది 74.98, 73.26 శాతమే ఉందని, అంటే 7 శాతం తగ్గిందని ఎప్‌సెట్ కన్వీనర్ తెలిపారు. ఇంటర్ సిలబస్ అనేక సంవత్సరాల నుంచి మారలేదని, ప్రశ్నలు స్వల్ప సంఖ్యలో పునరావృతమైనా విమర్శలు వస్తాయని అన్నారు. విభిన్న రకాల ప్రశ్నలను అన్వేషించాల్సి వస్తోందని, అందుకే స్టూడెంట్స్? మరింత సాధన చేయాల్సిన అవసరముందని సూచించారు. ఆప్షన్లూ జంబ్లింగ్ చేశాం : పరీక్షకు సన్నద్ధం కానివారు మైనస్ మార ్కులు లేకపోవడం వల్ల ఏదో ఒక ఆప్షన్‌ను ఎంచుకుంటుంటారని తెలిపారు. ప్రశ్నలతో పాటు ఆప్షన్లూ జంబ్లింగ్ చేశామని, ఏ, బీ, సీ, డీల్లో ఏదో ఒకటి ఎంచుకుంటే 40 మార్కులు రావడం అన్న సంభావ్యత (ప్రాబబిలిటీ) చాలా తప్పని అన్నారు. ఆ విధానాన్ని నమ్ముకుంటే నష్టం తప్పదని హెచ్చరించారు.తప్పులు లేకుండా ఇస్తున్నాం : ప్రశ్నలు తప్పుగా ఇస్తే వాటికి టైం వెచ్చించిన మెరిట్ స్టూడెంట్స్ నష్టపోతారని అన్నారు. ప్రశ్న తప్పు అయితే అందరికీ మార్కులు ఇవ్వాల్సి ఉంటుందని, అందువల్ల ప్రశ్నల నిధిలో నిక్షిప్తం చేసే ముందు 2, 3 మార్గాల ద్వారా పునః పరిశీలిస్తామని తెలిపారు. తాను కూడా వాటిని పూర్తిగా చదివిన తర్వాతే క్వశ్చన్ బ్యాంక్‌లో చేరుస్తామని, అందువల్లే తప్పులు లేకుండా ఇస్తున్నామని వివరించారు.మొదట దరఖాస్తు చేసుకున్న వారికే కోరుకున్న జోన్ : ఉదాహరణకు ఆదిలాబాద్‌లో 140 నుంచి 160 మందే పరీక్ష రాయడానికి వీలు అవుతుందని, అలా కాకుండా మొత్తం దరఖాస్తులు తీసుకున్న తర్వాత ఇస్తే గందరగోళం తలెత్తుతుందని అన్నారు. ఒకవేళ ఆదిలాబాద్‌లో రాస్తామని 3 వేల మంది తొలి ఆప్షన్ ఇచ్చుకుంటే, అందులో ఎవరికి కేటాయించాలి మేం ఆదిలాబాద్ అడిగితే వేరేది ఇచ్చారని మిగిలిన వారు ప్రశ్నిస్తారని చెప్పారు. అందువల్ల మొదట్లో దరఖాస్తు చేసుకున్న వారికి ఆ ప్రాంతంలో పరీక్ష రాసే అవకాశమిస్తామని తెలిపారు.

## నెల్లూరు రూరల్ ప్రగతి పథం రూ.2 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.



**నెల్లూరు, మార్చి 15:** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జోరు కొనసాగుతోంది. రామకోటయ్య నగర్ లో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకుంటూనే, గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి(మాట్లాడుతూ. .'రామకోటయ్య నగర్ ప్రజలతో నాకు ఎంతో అనుబంధం ఉంది. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధికారంలో ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి. నన్ను ఎమ్మెల్యే కంటే మీ కుటుంబ సభ్యుడిగా చూసుకుంటేనే నాకు సంతోషం. ఏ చిన్న సమస్య ఉన్నా నాకు నేరుగా ఫోన్ చేయండి, వెంటనే స్పందిస్తా. ఎక్కడైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుని వెళ్దాం' అని అన్నారు.ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి() మాట్లాడుతూ..'కోటంరెడ్డి సోదరుల పనితీరు చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది. వందల కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. విద్యుత్ పనులను వారు చేపట్టిన వేగం అద్భుతం. వారి పనితనాన్ని చూసి మేం ఎంతో నేర్చుకోవాలి. ఒక్క ఓటుతో ఇద్దరు సమర్థవంతమైన నేతలు ప్రజలకు దొరికారు. గత వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ, హార్టికల్చర్ శాఖలను పూర్తిగా మూతవేశారు. అప్పట్లో రాయలసీమ రైతు కష్టాలను అప్పటి మంత్రి కన్నబాబు.. జగన్ దృష్టికి తీసుకువెళ్తే, 'నన్ ఆఫ్ యువర్ బిజినెస్' అంటూ తిట్టి పంపాడు. రైతులకు అందాల్సిన సబ్సిడీలను జగన్ నిలిపివేస్తే, మా కూటమి ప్రభుత్వం మళ్లీ వాటిని పునరుద్ధరించింది. వైసీపీ నేతలు ఒక్క పని కూడా చేయకుండానే కోట్లాది రూపాయలను బిల్లులు డ్రా చేసుకున్నారు' అని అన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com